
అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక



ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 313 | బుధవారం 17 సెప్టెంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-




# దేశానికి మోదీ పెద్ద ఆస్తి!



## విశాఖ సీఐఐ- గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ బిజినెస్ సమ్మిట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్





**(అంకుశం ప్రతినిధి, విశాఖపట్నం, సెప్టెంబర్ 17):**

దేశానికి ప్రధాని నరేంద్రమోదీ పెద్ద ఆస్తి అని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. విశాఖపట్నంలో బుధవారం నిర్వహించిన సీఐఐ- గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ బిజినెస్ సమ్మిట్‌లో పాల్గొని ఆమె మాట్లాడారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. జీఎస్టీ స్లాబ్ లను తగ్గిస్తూ కేంద్రం తీసుకువచ్చిన సంస్కరణలు ఓ గేమ్ చేంజర్ గా మారబోతున్నాయి. సరైన సమయంలో సరైన చోట సరైన నేతగా ప్రధాని మోదీ ఉన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ బలమైన ఆర్థిక వ్యవస్థగా ఉంది. వచ్చే నెలలోనే విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు అవుతుంది. వచ్చే ఏడాది ఆగస్టు నుంచి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వస్తుంది. ప్రస్తుతం ఏపీలో లాజిస్టిక్స్ రంగంపై ప్రధానంగా దష్టి సారించాం. విశాఖ, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, కడపతో పాటు ఓర్వకల్లు, పుట్టపర్తి లాంటి చోట్ల కూడా విమాశ్రాయాలు ఉన్నాయి. అమరావతిలోనూ ఓ మంచి విమానాశ్రయం నిర్మించాలని ఆలోచన చేస్తున్నాం. హైదరాబాద్, బెంగుళూరు%-%అమరావతి, చెన్నై లను అనుసంధానిస్తూ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు కూడా వస్తుంది. అమరావతి నగర నిర్మాణానికి రూ.15 వేల కోట్ల ఆర్థిక సహకారాన్ని అందించిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు.

## మహిళల ఆరోగ్యం కోసమే 'స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్

### ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్




**(అంకుశం ప్రతినిధి, విజయవాడ, సెప్టెంబర్ 17):**

భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం 'స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్'ను ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం ప్రారంభించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మహిళల ఆరోగ్యం, సంక్షేమం కొరకు మొదలుపెట్టిన ఈ 'స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో మధ్యప్రదేశ్‌లోని ధార్ నుండి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ వికసిత్ భారత్ ప్రయాణంలో మహిళలు, యువత, పేదలు మరియు రైతులు మూల స్తంభాలని, - మిగతా2లో



# సాయుధ పోరాటంతో విజయం



- ప్రపంచ ఉద్యమాల చరిత్రలో తెలంగాణ సాయుధ పోరాటం గొప్పది
- తెలంగాణ చరిత్రకు శ్రీకారం చుట్టిన శుభదినం
- బానిసత్వ సంకెళ్లను తెంచడానికి అమరులైన వారికి నివాళులు
- నాటి సాయుధ పోరాట స్ఫూర్తితోనే ఇప్పుడు ప్రజాపాలన సాధించుకున్నాం
- సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్**

సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అమరులు చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సాయుధ పోరాటం పాల్గొన్నారని గుర్తు చేశారు. ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర తెలంగాణది అని ప్రశంసించారు. గన్‌పార్క్‌లో అమరవీరులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం పబ్లిక్ గార్డెన్స్‌లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా రేవంత్ ప్రసంగించారు. ప్రజలందరికీ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ ఉద్యమాల చరిత్రలో తెలంగాణ సాయుధ పోరాటం గొప్పదని, తెలంగాణ చరిత్రకు శ్రీకారం చుట్టిన శుభదినమని, బానిసత్వ సంకెళ్లను తెంచడానికి అమరులైన వారికి నివాళులర్పిస్తున్నామని, నాటి సాయుధ పోరాట స్ఫూర్తితోనే ఇప్పుడు ప్రజాపాలన సాధించుకున్నామని, - మిగతా3లో

## రేపటి నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

## 24 నుంచి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సీఎం చంద్రబాబు, సీఎస్ విజయానందలకు ఆహ్వానం

**(అంకుశం ప్రతినిధి, విజయవాడ, సెప్టెంబర్ 17):**

తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ను టీటీడీ అధికారులు, వేద పండితులు ఆహ్వానించారు. టీటీడీ అదనపు ఇఓ వెంకయ్య చౌదరి, వేద పండితులు బుధవారం వారికి ఆహ్వాన పత్రిక ను అందించి వేద మంత్రాలతో ఆశీర్వాదం అందించారు. ఈ నెల 24 వ తేదీ నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని, బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఈ సందర్భంగా టీటీడీ అధికారులు సీఎస్ కు వివరించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సీఎం, సీఎస్‌లు టీటీడీ అధికారులను ఆదేశించారు.



# పటేల్ లేకపోతే తెలంగాణకు విముక్తి లేదు

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది
- తెలంగాణ ప్రజా పాలన పేరుతో ఉత్సవాలు నిర్వహించడం సరికాదు
- దానికంటే తెలంగాణ ప్రజా వంచక పాలన దినోత్సవం పేరుతో కార్యక్రమాలు నిర్వహించుకుంటే మంచిది



# సాయుధ పోరాటంతో విజయం

-మొదటిపేజీ తరువాయి

కష్టమో, నష్టమో ప్రజలతో పంచుకుంటున్నామన్నారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనదన్నారు. డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల కోసం తీసుకొచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని, ఏ రాష్ట్రంలో చేయని విధంగా రైతులకు మేలు చేస్తున్నామని, ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయం రాజీ పడడంలేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించామని, సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని, గత ప్రభుత్వం ధరణితో రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైందని మండిపడ్డారు. తమ ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తీసుకొచ్చి సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. సాయుధ పోరాట స్ఫూర్తితోనే నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టామన్నారు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి తమ పాలనలో తావులేదని, స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్ మోడల్‌గా ఉన్నామని రేవంత్ రెడ్డి తెలియజేశారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడం, రైతులను రాజులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పబ్లిక్ గార్డెన్స్ లో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంలో సీఎం రేవంత్ పాల్గొని మాట్లాడారు. భూమి కోసం, బుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి వంటి వీర వనితలు పోరాటంలో ముందు నడిచారు. దేశంలో తెలంగాణ మహిళలు ఉన్నతంగా నిలిచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. నారాయణపేట జిల్లాలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకులో 6 నెలల్లో రూ.15.50 లక్షల లాభాలు ఆర్జించారు. అవకాశం వస్తే ఏదైనా



సాధిస్తామని మహిళలు నిరూపించారు. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర తెలంగాణ. నిజాం నియంతృత్వ పాలనపై సామాన్యుడు సాయుధ పోరాటంతో సాధించుకున్న విజయం నేడు మనం అనుభవిస్తోన్న ప్రజాస్వామ్యం అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిదని రేవంత్ రెడ్డి కొనియాడారు. ఆహార ధాన్యాల కొరత నుంచి ధాన్యాల సమృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ సొంతం. రుణమాఫీ చేశాం. రైతుల కోసం తెస్తున్న పథకాలు వారిని రాజును చేస్తున్నారు. రాష్ట్రంలో 25.31 లక్షల 20 వేల 600 కోట్ల మేర రుణమాఫీ చేశాం. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా రైతులను ఆదుకున్నాం. ఇందిరమ్మ రైతు భరోసా కింద 9 రోజుల్లో 9 వేల కోట్లు జమ చేశాం. లక్షా 4 వేల కోట్లు రైతు ప్రయోజనాల కోసం ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వం మాది. రైతుల నుంచి చివరి గింజ ధాన్యం కొని 48 గంటల్లోనే నగదు జమ చేస్తున్నాం. 24 గంటలు వారికి ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. గత ఏడాది 2.90 కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తితో దేశానికి ఆదర్శంగా నిలిచింది. ఈ ఏడాది 2.80 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యంతో అగ్రస్థానంలో నిలిచాం. నియామకాలలో రికార్డుతక్కువ సమయంలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం ద్వారా నిరుద్యోగ యువకులకు అందించాం. మెయిన్స్ కు ఎంపికైన 180 మందికి ఆర్థిక సహాయాన్ని అందించా. తరువాత ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థులకు మరో లక్ష రూపాయలు ఇచ్చాం. ఇప్పటివరకూ 10 మంది అఖిల భారత సర్వీసులకు ఎంపిక కావడం గర్వకారణం. తెలంగాణ యువత ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్ లాంటి సర్వీసులకు ఎంపికై రాష్ట్ర ప్రతిష్టను మరింత పెంచుతున్నారుగత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ధరణి చట్టంతో రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైపోయింది. మా ప్రభుత్వం వచ్చాక, భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టి సమర్థంగా అమలు చేస్తున్నాం. రాష్ట్రంలో మాత్రమే పేదలకు సన్నబియ్యం ఇచ్చే కార్యక్రమం అమలులో ఉంది. కృష్ణా, గోదావరి నదీ జలాలపై రాజీ పడేది లేదు. న్యాయ పోరాటానికి సిద్ధంగా ఉన్నాం. 904 టీఎంసీల నీటి హక్కులను సాధించేందుకు ట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపించి, కృష్ణా నదీ జలాల హక్కుల కోసం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తాము. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ (రాఃఅ) పూర్తిచేసి, ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరిస్తాం. ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా, వెనకడుగు వేయం. ఈ డిసెంబర్ 9 నాటికి అనేక అభివృద్ధి పనులు ప్రారంభిస్తామన్నారు. హైదరాబాద్ అంటేనే ఒక బ్రాండ్. ఈ నగరాన్ని గేట్‌వే ఆఫ్ వరల్డ్ గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. 2047 నాటికి రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలి. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకురావడంతో పాటు కాలుష్యం లేని నగరంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. మూసీ నదీ పక్కన నివసించే పేదలకు మంచి జీవన ప్రమాణాలు కల్పించి, వారికి ఉపాది అవకాశాలు అందించేందుకు చర్యలు చేపడతాం. అలాగే, పర్యాటకులను ఆకర్షించే విధంగా మూసీ నదిని రూపుదిద్దుతాం అన్నారు.

# పటేల్ లేకపోతే తెలంగాణకు విముక్తి లేదు

**హైదరాబాద్ :** తెలంగాణ భారత్ లో విలీనం కాకుండా ఉంటే మన పరిస్థితి ఎట్లుండేదో ఒక్క క్షణం ఆలోచించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మరో పాకిస్తాన్, మరో శ్రీలంక, మరో బంగ్లాదేశ్ లా మారి ఆకలి కేకలతో కల్లోల దేశంగా తెలంగాణ మారేదని ఆందోళన వ్యక్తం చేశారు. సర్దార్ వల్లభాయి పటేల్ లేకపోతే తెలంగాణకు విముక్తి కలిగేది కాదని చెప్పారు. ఇంతటి చరిత్ర కలిగినందునే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. భారత ప్రభుత్వం గెజిట్ ప్రకటించినందున జనవరి 26, పంద్రాగస్టు మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ విమోచన ఉత్సవాలు' పేరుతో అధికారికంగా నిర్వహంచాలని కోరారు. తెలంగాణ ప్రజా పాలన పేరుతో ఉత్సవాలు నిర్వహించడం సరికాదని, దానికంటే తెలంగాణ ప్రజా వంచక పాలన దినోత్సవం పేరుతో కార్యక్రమాలు నిర్వహించుకుంటే మంచిదని ఎద్దేవా చేశారు. ఈరోజు సికింద్రాబాద్ లోని పరేడ్ మైదానంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన 'తెలంగాణ విమోచన దినోత్సవం' కు ముఖ్య అతిథిగా కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తోపాటు కేంద్ర మంత్రులు గజేంద్ర షెకావత్, జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటు కోసం ఉద్యమం జరిగే సమయంలో ఆ పోరాటాలను గుర్తించి రాష్ట్రానికి అనుకూలంగా నిర్ణయం తీసుకుని పార్లమెంట్ బిల్లుకు ఆమోదం తెలపడంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి రాజ్ నాథ్ సింగ్. ఈరోజు తెలంగాణ ప్రజలు ఒకేసారి మూడు పండుగలు జరుపుకునే రోజు. 1. తెలంగాణ విమోచన దినోత్సవం 2. విశ్వకర్మ జయంతి 3. నరేంద్రమోదీ బర్త్ డే. మూడు పండుగలను ముచ్చటగా జరుపుకునే అవకాశం దక్కింది. భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం లభిస్తే.... 399 రోజుల తరువాత తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చింది. నిజాం నిరంకుశ పాలనలో రజాకార్ల రాక్షస పాలనలో ప్రజలు పడ్డ కష్టాలను గుర్తు చేసుకుంటే ప్రజల నెత్తురు పొంగుతుంది. భర్తలను కట్టేసి వాళ్ల కళ్లముందే భార్యలను, బిడ్డలను మానభంగాలు చేసి హింసించారు. నగ్నంగా మహిళలతొ బతుకమ్మ ఆడించారు.



హిందువుల ఇండ్లల్లో పడి దోచుకుతిన్నరు. తెలుగు చదివే అవకాశమే లేకుండా చేశారు. ఉర్దూను బలవంతంగా రుద్దారు. బలవంతపు మతమార్పిళ్లు చేశారు. పరకాలలో జాతీయ జెండాను ఎగరేశారనే సాకుతో 1500 మందిని జలియన్ వాలాబాగ్ తరహాలో కాల్చి చంపారు. చరిత్ర కారులు... అంతకు మించి పరకాల దురాగతాన్ని, వీర బైరాన్ పల్లి, గుండ్రాంపల్లి, వెయ్యి ఊడల మర్రి ఘటనల్లో రజాకార్ల సాగించిన రాక్షసత్వాన్ని మాత్రం విస్మరించారు. నాటి బలిదానాలకు, పోరాటాలను భావితరాలకు చెప్పాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాలతో 'తెలంగాణ విమోచన దినోత్సవం' అధికారికంగా జరుపుకుంటున్నాం. సర్దార్ వల్లభాయి పటేల్ లేకపోతే తెలంగాణకు విముక్తి కలిగేది కాదు. తెలంగాణను పాకిస్తాన్ లో కలపాలని లేదా ముస్లిం దేశంగా మార్చాలని నిజాం కుట్రలు చేసిండు. ఒకవేళ తెలంగాణ భారత్ లో విలీనం కాకుండా మన పరిస్థితి ఎట్లుండేదో ఒక్క క్షణం ఆలోచించండి. మరో పాకిస్తాన్, మరో శ్రీలంక, మరో బంగ్లాదేశ్ లా మారి ఆకలి కేకలతో అల్ల కల్లోలమయ్యే దుస్థితి వచ్చేది. ఇది ఆనాడే గ్రహించిన పటేల్ తెలంగాణకు స్వాతంత్ర్యం రాకుండా స్వతంత్ర్య రాజ్యంగా ఉంటే భారతమాత కడుపులో కేన్సర్ ఉన్నట్లేనని ప్రకటించి నిజాం కుట్రలను భగ్నం చేసి తెలంగాణకు విముక్తి కల్పించిన సర్దార్ పటేల్ మాకు ఎప్పటికీ ఆరాధ్యుడే. ఇవన్నీ గుర్తించిన తరువాతే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని పేర్కొంటూ నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర హోంశాఖ మంత్రి అభినవ సర్దార్ పటేల్ అమిత్ షా నాయకత్వంలో భారత ప్రభుత్వం గెజిట్ ప్రకటించినందున జనవరి 26, పంద్రాగస్టు మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ విమోచన ఉత్సవాలను' నిర్వహంచాలని కోరుతున్నా. ఈ రాష్ట్రంలో తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుకునే హక్కు ఏ పార్టీకైనా ఉందంటే.... అది బీజేపీ ఒక్క పార్టీకే ఉంది. విమోచనం కోసం మొదటిసారి గొంతు ఎత్తిన పార్టీ కూడా బిజెపియే. గత 26 సంవత్సరాలుగా విమోచన దినోత్సవం నిర్వహిస్తున్న పార్టీ కూడా బీజేపీయే. మాజీ గవర్నర్ సీహెచ్.విద్యాసాగర్ రావు తొలిసారి తెలంగాణ విమోచన ఉత్సవాలను నిర్వహించాలని కోరిన విషయం గుర్తు చేస్తున్నా. ఇంత గొప్ప చరిత్ర కలిగిన తెలంగాణ విమోచన దినాన్ని రాష్ట్ర పాలకులు పేరు మార్చి కార్యాలయాలకే పరిమితం చేయడం దారుణం. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తాం.

**విశ్వకర్మలందరికీ శుభాకాంక్షలు**

ఈ మహత్తరమైన విశ్వకర్మ జయంతి కూడా. ఒకరైన బ్రహ్మ దేవుని మానస పుత్రుడు, దేవతా భవనాల, రాజధానుల సృష్టికర్త విశ్వకర్మ. శ్రీకృష్ణుడు పాలించిన పవిత్రమైన ద్వారకా నగరాన్ని సృష్టించిన మహనీయుడు. కార్మికులు, శిల్పులు, వడ్రంగులు, ఇంజనీర్లు ఇలా చేతి వృత్తుల విశ్వకర్మ వారుసులే. అందుకే దేశవ్యాప్తంగా విశ్వకర్మ జయంతిని అనేక ప్రాంతాలలో జరుపుకుంటాం. ఆ మహనీయుడిని తలుచుకుంటూ విశ్వకర్మలందరికీ శుభాకాంక్షలు. అట్లాగే భారత ప్రధాని నరేంద్రమోదీ మోదీ బర్త్ డే కూడా ఈరోజే కావడం మనందరికీ సంతోషాన్ని పంచే రోజు. నేడు దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచలోనే 4వ స్థానానికి చేరింది, ప్రపంచమంతా నేడు భారతదేశం సాధిస్తున్న ప్రగతిని ప్రశంసిస్తుందంటే అందుకు కారకుడు మోదీ. తెలంగాణపై స్పెషల్ ఫోకస్ ఉన్నందునే గత 11 ఏళ్లలో 12 లక్షల కోట్లకుపైగా కేంద్రం నిధులను ఖర్చు చేసింది. తెలంగాణ ప్రజల కష్టాలను, బాధలను అర్థం చేసుకుని అడుగడుగునా అండగా నిలుస్తూ పెద్ద దిక్కుగా నిలుస్తున్న మోదీకి తెలంగాణ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.

# స్థానిక ఎన్నికల కోసం జంబో కమిటీలు

**హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర పీసీసీ పదవులపై దృష్టి సారించింది. డీసీసీని బలోపేతం చేసేందుకు కార్యాచరణను సిద్ధం చేసింది. అధికార కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రణాళిక ప్రకారంగా ఆచితూచి అడుగులు వేస్తుంది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన దాదాపుగా రెండేళ్ల దగ్గర పడుతున్న కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు పార్టీ పదవులు నామినేషన్లపై పోస్టుల భర్తీపై పెద్దగా దృష్టి సారించలేదు. పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు క్షేత్రస్థాయిలో కష్టపడిన నేతలు కార్యకర్తలకు పదవులు దక్కకపోవడంతో వారిలో కొంత నిరుత్సాహం దాపురించింది. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే కొందరికి నామినేషన్ పోస్టులు దక్కగా మిగతావారు కొంత నారా జ్‌గా ఉన్నారు. అవకాశం వచ్చిన ప్రతి సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డి పీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ ను సభలు సమావేశాల్లో పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుందని వారిలో కొంత ఉత్సా హం నింపుతూ వచ్చారు. అప్పటినుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు నామినేషన్ల పదవులు పార్టీపదలో కోసం కళ్లలో ఒత్తులు వేసుకుని మరి ఎదురుచూస్తున్నారు. నామినేటెడ్ లేదా పార్టీ పదవులు దక్కుతాయనే వారిలో ఆశ కొట్టుమిట్టాడుతుంది. స్థానిక ఎమ్మెల్యేల ద్వారా అర్హులైన పార్టీ నాయకులు కార్యకర్తలకు పదవులు కేటాయించేందుకు ఇప్పటికే ఆయా మండలాల నుంచి పూర్తిస్థాయి జాబితాను పిసిసి తెప్పించుకుంది. జిల్లా రాష్ట్ర పార్టీ ముఖ్య నేతలు, ఎమ్మెల్యేల సలహా మేరకు డీసీసీ కమిటీ, నామినేటెడ్ పదవుల భర్తీ కోసం వారి నుంచి గ్రీన్ సిగ్నల్ తీసుకుంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా లో డిసిసి కార్యవర్గ కోరుకున్న సిద్ధం చేశారని పీసీసీ సైతం అట్టి కమిటీని అమోద ముద్ర వేసినట్లు విశ్వసనీయ సమాచారం. డిసిసి అధ్యక్షుని ఎంపిక మాత్రం ఏఐసిసి ఆదేశాల మేరకు ప్రకటించనున్నట్లు పార్టీ నేతలు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లాలో ఎనిమిది నియోజకవర్గాలు కల్వకుర్తి, షాద్ నగర్, చేవెళ్ల, రాజేంద్రనగర్, శేర్లింగంపల్లి, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, ఎల్బీనగర్, వికారాబాద్ జిల్లాలో వికారాబాద్, కొడంగల్, పరిగి, తాండూరు, మేడ్చల్ జిల్లాలో మేడ్చల్, మల్కాజ్ గిరి, ఉప్పల్, కుత్బుల్లాపూర్, కూకట్ పల్లి నియోజకవర్గాల నుంచి అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఇన్చార్జి నేతల నుంచి ఆశావహుల జాబితా ఇప్పటికే పీసీసీకి చేరింది. పీసీసీ కార్యాలయం నుంచి పార్టీ ముఖ్య నేతలు అభ్యర్థులకు సైతం ఫోన్లు చేసి వారి బయోడేటా వివరాలను సైతం కన్ఫామ్ చేసుకున్నట్లు సమాచారం. పార్టీ పదవుల ఎంపికలో ఆది నుంచి కాంగ్రెస్ పార్టీ సామాజిక వర్గాల తూర్పు పైనే ప్రత్యేక దృష్టి సారించింది. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ, ఓసీ వర్గాలను డీసీసీ కమిటీలో స్థానం కల్పించింది. పార్టీ పదవుల ఎంపికలో ఎక్కడ నేతల మధ్య భేదాభిప్రాయాలు రాకుండా ఎంపీ, ఎమ్మెల్యే, నియోజకవర్గ, పార్లమెంట్ ఇన్చార్జి ల అభిప్రాయాలను క్రోడీకరించింది. ప్రధానంగా పార్టీ కోసం కష్టపడిన నేతలు, పార్టీని సమన్వయం చేస్తూ అధికారంలోకి తీసుకొచ్చేలా కృషిచేసిన నేతలకు పార్టీ పదవిలో ప్రయారిటీ దక్కనుంది. స్థానిక సంస్థల ఎన్నికలే ప్రధాన టార్గెట్ గా డిసిసి కమిటీ ఎంపిక చేశారు. జిల్లాలో పార్టీ పదవులు ఎందుకు ఎంపిక చేసామో, అక్కడ క్షేత్రస్థాయి పార్టీ పరిస్థితులు, స్థానిక సంస్థల ఎన్నికల టాస్క్, భవిష్యత్తు వాటిని బలోపేతం చేసేందుకు డీసీసీ కమిటీ ఎంపిక అనంతరం కార్యవర్గానికి పీసీసీ అధ్యక్షుడు దిశానిర్దేశం చేయనున్నారు. పార్టీ పదవులు ఇలా కేటాయించనున్నారు. డిసిసి ప్రెసిడెంట్ తో పాటు ఈ దపా అసెంబ్లీకి వైస్ ప్రెసిడెంట్, స్పోక్స్ పర్సన్, ఇద్దరు జనరల్ సెక్రటరీలు, మండల పార్టీ అధ్యక్షుడుతో పాటు జనరల్ సెక్రెటరీ గ్రామస్థాయి కమిటీలు నియమించనున్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన అనంతరం ఆరు గ్యారెంటీలు అమలు, ప్రజాపాలన, విద్య,వైద్యం, సంక్షేమ పథకాల అర్హులకు అందేలా ప్రభుత్వం చేస్తున్న కృషిని పార్టీ నేతలంతా ఇకనుంచి క్షేత్రస్థాయిలో సంచరిస్తూ ప్రజలకు మరింత చెరువు అయ్యేలా నూతన కమిటీకి ప్రత్యేక టాస్క్ ఇవ్వనున్నారు. ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామంటూ ఇటీవలనే పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రకటన సైతం చేశారు. దానిలో భాగంగానే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపిలకు భంగపాటు అయ్యేలా పిసిసి కొత్త ప్రణాళికలు రచిస్తుంది. రాష్ట్రంలో సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు తమ పార్టీ ఖాతాలో వేసుకునేలా ఇప్పటికే క్షేత్ర స్థాయిలో డిసిసి జిల్లా ఇన్చార్జి,మంత్రులు, ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో పార్టీ నేతలు కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కొత్తగా పార్టీ పదవులు వచ్చే నేతలకు ప్రధానంగా పార్టీ జెండా ఎజెండాపై పిసిసి అధ్యక్షుడు వివరించి ఆ దిశగా పార్టీని బలోపేతం చేసేందుకు ఇప్పటికే కసరత్తులు మొదలయ్యాయి.

## మహిళల ఆరోగ్యం కోసమే 'స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్'

-మొదటిపేజీ తరువాయి

వారి సంక్షేమానికి సంబంధించిన పథకాలను జాతికి అంకితం చేస్తూన్నానన్నారు. వేదిక వద్ద ఏర్పాటు చేసిన మోడల్ హెల్త్‌కేర్ కియోస్క్‌లను సందర్శించి వైద్య నిపుణులు, రోగులతో గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ సంభాషించారు. ఈ కార్యక్రమానికి విజయవాడ సెంట్రల్ శాసన సభ సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, నందిగామ శాసన సభ సభ్యులు తంగిరాల సౌమ్య, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, డాక్టర్ జి. లక్ష్మీశ, విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర బాబు, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ జి. రఘునందన్, గవర్నర్ జాయింట్ సెక్రటరీ, పి.ఎస్. సూర్యప్రకాష్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

(అంకుశం ప్రతినిధి, అమరావతి, సెప్టెంబర్ 17): ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 9 గంటలకు శాసనసభ, 10 గంటలకు శాసనమండలి సమావేశాలు మొదలవుతాయి. అసెంబ్లీ సమావేశాల నిర్వహణ దృష్ట్యా స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రశ్నోత్తరాల తర్వాత శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ (బీఏసీ) సమావేశం నిర్వహించి సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనే విషయమై నిర్ణయం తీసుకోనున్నారు.

## చొరబాటుదారులను కాపాడేందుకే కాంగ్రెస్ ర్యాలీలు

**ఇంటర్నెట్ డెస్క్:** ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం 'ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు భాజపా మద్దతిస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడించారు. చొరబాటుదారుల ఓట్లతో గెలవాలని కాంగ్రెస్ చూస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా దిల్లీలోని త్యాగరాజ్ స్టేడియంలో స్థానిక ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. "చొరబాటుదారులను కాపాడేందుకే రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇటీవల 'ఓటర్ అధికార్ యాత్ర' నిర్వహించింది. వారి ఓట్లతో ఎన్నికల్లో గెలవాలని చూస్తోంది. దేశ ఓటర్లను విశ్వసించడం లేదు. హస్తం పార్టీ అసలు స్వరూపాన్ని గుర్తించే సమయం ఆసన్నమైంది. ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం ప్రత్యేక సమగ్ర సవరణకు భాజపా మద్దతిస్తోంది" అని అమిత్ షా పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని అమిత్ షా తెలిపారు. గత 11 ఏళ్లలో 60 కోట్లమంది పేదలకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. సర్జికల్ స్ట్రైక్స్, వైమానిక దాడుల ద్వారా ప్రధాని మోదీ దేశ సరిహద్దుల్లో భద్రతను కాపాడుతున్నారని ప్రశంసించారు. 'ఆపరేషన్ సిందూర్'తో పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పారన్నారు.

## ఈవీఎంలపై ఈసీ కీలక నిర్ణయం

**ఢిల్లీ:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ అనేది భారతదేశంలో ఎన్నికల నిర్వహణ కోసం ఉపయోగించే ఒక పోర్టబుల్ ఎలక్ట్రానిక్ పరికరం. పేపర్ బ్యాలెట్ విధానానికి ప్రత్యామ్నాయంగా రూపొందించబడిన ఈ వ్యవస్థపై రాజకీయ పార్టీల అభ్యంతరాల సంగతి తెలిసిందే. అయితే అవకతవకలకు ఎలాంటి తావు లేదంటూ ఈవీఎంలను కేంద్ర ఎన్నికల సంఘం సమర్థించుకుంటూ వస్తోంది. ఈ క్రమంలో.. బిహార్ ఎన్నికల నుంచి ఈసీ కొత్త నిబంధనలు అమలు చేయనుంది. ఈవీఎంలపై గుర్తులతో పాటు అభ్యర్థుల కలర్ ఫొటోలు ఏర్పాటు చేయనుంది. ఈవీఎంపై 20 ఎంఎం సైజులో అభ్యర్థి కలర్ ఫోటోతో పాటు 40 ఎంఎం సైజులో పార్టీ సింబల్ ఉంచనున్నారు. బిహార్ ఎన్నికల నుంచి ఈ ప్రక్రియను ఎన్నికల కమిషన్ ప్రారంభించనుంది. కాగా, దేశవ్యాప్తంగా పలు లోక్‌సభ నియోజకవర్గాల్లో లక్షలాది ఓట్లను తొలగించి పరోక్షంగా ఓటుహక్కును అపహరించారన్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆరోపణలను ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానే శ్రీకుమార్ ఇటీవల తీవ్రంగా ఖండించిన సంగతి తెలిసిందే. "ఆయన ఆరోపణల మేరకు ఓటు చోరీపై ఏడు రోజుల్లో సమగ్ర అఫిడవిట్ సమర్పించాలి. లేని పక్షంలో దేశప్రజలకు తక్షణం క్షమా పణ చెప్పాలి" అంటూ డిమాండ్ చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అక్కడ చేపట్టిన ఓటు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అత్యంత పారదర్శకంగా సాగుతోందని సీఈసీ చెప్పారు. దీనిపై కొన్ని విపక్షాలు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నాయన్నారు. శాశ్వత స్థిరనివాసంలో ఒకటి, వేరే ప్రాంతానికి వలస వెళ్లడం వల్ల మరోటి... ఇలా కొందరికి రెండు ఓటర్ గుర్తింపు కార్డులు ఉండొచ్చు. ఇలాంటి తప్పిదాలను సరిచేసేందుకు పోలింగ్ యంత్రాంగం కృషి చేస్తోందంటూ ఆయన చెప్పుకొచ్చారు.

## గడ్చిరోలిలో ఎన్‌కౌంటర్

**ముంబై:** గడ్చిరోలిలో ఎన్‌కౌంటర్ జరిగింది. గడ్చిరోలి దండకారణ్యంలో భద్రతబలగాలు,మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. బుధవారం ఉదయం మహరాష్ట్ర పోలీసులు,భద్రత బలగాలకు గడ్చిరోలి జిల్లాలోని దండకారణ్యంలో ఎటపల్లి తాలూకాలోని మోదస్కే గ్రామ సమీపంలో మావోయిస్టులు ఉన్నారనే సమాచారం అందింది. అప్రమత్తమైన భద్రతబలగాలు, పోలీసులు కూంబింగ్ నిర్వహించాయి. గడ్చిరోలి పోలీసుల ప్రత్యేక యాంటీ-నక్సల్ కమాండో దళం సీ-60 ఐదు యూనిట్లతో పాటు, అహేరి నుండి పోలీసులు వెంటనే ఆపరేషన్ ప్రారంభించారు. సీ-60 దళం అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతున్న సమయంలో మావోయిస్టులు వారిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. మావోల ఎదురు కాల్పులు పోలీసులు తిప్పికొట్టారు. ఇద్దరు మహిళా నక్సలైట్లను ఎన్‌కౌంటర్ చేశారు. వారి వద్ద నుంచి ఆటోమేటిక్ ఏకే-47 రైఫిల్, అధునాతన పిస్టల్, మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. ఆ ప్రాంతంలో నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

## బలపడుతున్న రూపాయి

**ముంబై :** అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి బుధవారం ట్రేడింగ్‌లో భారీ లాభాలను నమోదు చేసింది. భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు పునఃప్రారంభం కానుండటంతో మార్కెట్‌లో సానుకూల వాతావరణం నెలకొంది. దీనికి తోడు అంతర్జాతీయంగా డాలర్ బలహీనపడటంతో, రూపాయి మారకం విలువ రెండు వారాల్లో తొలిసారిగా 88 మార్కు కంటే దిగువకు చేరింది. ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలో రూపాయి 23 పైసలు బలపడి 87.82 వద్ద కొనసాగింది. మంగళవారం నాటి ట్రేడింగ్‌లో రూపాయి 7 పైసలు లాభపడి 88.09 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే. అయితే, ఈరోజు అంతకంటే మెరుగైన ప్రదర్శన కనబరిచింది. రూపాయి బలపడటానికి అంతర్జాతీయ పరిణామాలు కూడా తోడయ్యాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యం అంచున ఉందని వస్తున్న వార్తలతో డాలర్ ప్రపంచవ్యాప్తంగా ఒత్తిడికి గురైంది. ప్రముఖ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ ప్రధాన ఆర్థికవేత్త మార్క్ జాండీ ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. అమెరికాలో ఉద్యోగాలు, ఉత్పాదకత, వ్యయాలకు సంబంధించిన డేటాను బట్టి చూస్తే దేశం మాంద్యం ముంగిట ఉందని ఆయన విశ్లేషించారు. ఈ సానుకూల పరిణామాలు ఉన్నప్పటికీ, ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై తీసుకోబోయే నిర్ణయం కోసం మార్కెట్ వర్గాలు ఎదురుచూస్తున్నాయి. ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని అంచనాలు వెలువడుతున్నాయి. ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడుల ప్రవాహంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. విశ్లేషకుల అంచనా ప్రకారం, రూపాయికి 88.20 వద్ద నిరోధం ఎదురుకావచ్చు. ఒకవేళ రూపాయి 87.90 స్థాయిని దాటి మరింత బలపడితే, 87.50 లేదా 87.20 స్థాయిలకు కూడా చేరే అవకాశం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు, డాలర్ ఇండెక్స్ 0.11 శాతం పెరిగి 96.73 వద్ద ఉండగా, బ్రెంట్ ముడిచమురు ఫ్యూచర్స్ ట్రేడ్‌లో 0.20 శాతం తగ్గి బ్యారెల్‌కు 68.33 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# ధర్మవరం 11 వార్డులో భారత ప్రధాని నరేంద్ర మోడీ జీ జన్మదిన వేడుకలు!

**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 17:** బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ గారి పిలుపుమేరకు భారతమాత ముద్దుబిడ్డ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి జన్మదినం సందర్భంగా పుట్టినరోజు వేడుకలు బిజెపి పట్టణ అధ్యక్షురాలు 11వ వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ రెడ్డి గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ నాయకుడు మన భరతమాత ముద్దుబిడ్డ ప్రియతమ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి పుట్టినరోజు సందర్భంగా హిందూపురం భగీరథ సర్కిల్ నందు ఆయన చిత్రపటానికి పలాభిషేకం చేయడం అటువంటి గొప్ప మహనీయుడు పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని తెలియజేశారు ప్రపంచంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా మన భారతదేశం వైపు చూసి మా సమస్యను పరిష్కరించమని కోరే స్థాయికి మన భారతదేశాన్ని విశ్వ గురువు స్థానానికి చేర్చడానికి నిరంతరం కృషి చేస్తున్న కర్మయోగి మన నరేంద్ర మోడీ గారు మనమందరం తూచా తప్పకుండా మన బాధ్యతలు మనం నిర్వర్తిస్తూ ఆయన చూపిన మార్గంలో నడవాలని తద్వారా 2047 సంవత్సరానికి పూర్తిగా వికసితం చెందిన భారత దేశంగా తయారవుతుందని మోడీ గారి సంకల్పాన్ని మనమందరం విజయవంతంగా పూర్తి చేద్దామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఈ భాగ్యలక్ష్మి గౌడ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సేవా పక్వాడ్ కన్వీనర్ రవితేజ రెడ్డి,సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ అశోక్ కుమార్, వివర్ సెల్ నరేష్,పట్టణ ప్రధాన కార్యదర్శి రవి,ఉపాధ్యక్షులు చంద్రాయుడు, బిజెపి సీనియర్ నాయకులు రాజశేఖర్, డాలేశ్వర్, ప్రిన్సిపల్ వెంకటేష్, లతమ్మ, సునీతమ్మ, శివప్ప, కార్యదర్శి శంకరమ్మ, భారతి, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు జయకృష్ణ, దత్తు,రవి, అంబరీష్, శ్రీనివాసులు, మూర్తి, చౌడప్ప, నాగేష్, చరణ్ రాజ్, మంజు, గిరీష్, వినయ్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు....

**అంకుశం న్యూస్ అనంతపురం, సెప్టెంబర్ 17:** ప్రపంచపు తొలి వాస్తు శిల్పి సృష్టికర్తగా పేరొందిన శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని జయంతి వేడుకలు బుధవారం ఉదయం స్థానిక అనంతపురం నగరం గుత్తి రోడ్డు లోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విశ్వకర్మ జయంతి వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది గురు ప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ , జడ్పీ చైర్మన్ శ్రీమతి బోయ గిరిజమ్మ, జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్, వీర శైవ లింగాయత్ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ స్వప్న , విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంగాచారి, డిఆర్ఓ మలోలా, ఆలయ చైర్మన్ మౌళి ఆచారి తదితరులు పాల్గొన్నారు. మొదట ముఖ్య అతిథులు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం లోని కళ్యాణ మండపంలో జరిగిన సదరు జయంతి కార్యక్రమంలో భాగంగా తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలను సమర్పించారు. ఈ సందర్భంగా అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేవ శిల్పిఅయిన విశ్వకర్మ ఎంతో గొప్ప శిల్పి అని, సకల సృష్టికి మూల కారణమైన దేవశిల్పి, శిల్ప శాస్త్ర, ఇంజనీరింగ్, నిర్మాణ రంగాలకు ప్రేరణ అయిన శ్రీ విశ్వకర్మభగవానుని జయంతి వేడుకలను నేడు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్న నేపథ్యంలో వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. హిందూ పురాణాల ప్రకారం విశ్వకర్మ స్వయంభుగా, ప్రపంచ సృష్టికర్తగా పరిగణించబడ్డారని ఎంపీ లక్ష్మీనారాయణ తెలిపారు.





అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ విశ్వ బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అలాగే బిసి సంక్షేమాభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు తెలిపారు. విశ్వకర్మ జయంతి అనేది హిందూ దేవుడు, దైవిక వాస్తు శిల్పి అయిన విశ్వకర్మ పుట్టినరోజున నిర్వహించే పండుగగా తెలిపారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న ఈ విశ్వకర్మ పూజను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. అంతకుముందు జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ తెలుగు సంస్కృతిలో విశ్వకర్మ ప్రాముఖ్యత ఎంతో ఉందన్నారు. ముఖ్యంగా వేద, పురాణ, శిల్పశాస్త్ర గ్రంధాలలో విశ్వకర్మ ఉల్లేఖనలు, ఆయన యొక్క విశ్వ జనీన ప్రాధాన్యతను చాటి చెబుతున్నట్లు తెలిపారు. విశ్వకర్మ చేసిన పనులు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. దేవతల మందిరాలు, యజ్ఞ వేదికలు, రథాలు,మండపాల నిర్మాణాలు లాంటి అనేక పనులు చేసి విశ్వకర్మ భావితరాలకు ఆదర్శంగా నిలిచారని జెడ్పీ చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిణి కుష్బూ కొఠారి , బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ సుభాషిని, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఏ, బాలకొండయ్య, అర్బన్ తాసిల్దార్ హరిప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ యాదవ్,నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొండన్న, మాల కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి , ఎస్సార్ నాగభూషణం, సరిపుటి రమణ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. పలువురు బీసీ సంక్షేమ శాఖ అధికారులు, నాయకులు విశ్వబ్రాహ్మణ సంఘం , బిసి సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కాశినాయన గుడి దగ్గర అన్న వితరణ ఏర్పాటు



**అంకుశం న్యూస్ ప్రకాశం సెప్టెంబర్ 17:** ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమం నందు ప్రతి బుధవారం దాతల సహకారంతో భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుంది ఉదయం కాశినాయనకు అభిషేకం చేసి నూతన వస్త్రాలతో పూల మాలలతో అలంకరించారు పాల్గొన్న భక్తులకు భత్తుల కేశవ కొబ్బరి బొండాల వ్యాపారి వారి ధర్మపత్ని విజయలక్ష్మి కూతురు భత్తుల లావణ్య జ్ఞాపకార్థం 6500 ఇచ్చి బుధవారం భోజనం ఏర్పాటు చేశారు అన్న వితరణ చేసిన యజమానికి కాశినాయన చిత్రపటం అందించి శాలువాతో ఘనంగా కమిటీ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగినది అనంతరం భత్తుల కేశవ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా కూతురు లావణ్య జ్ఞాపకార్థం భోజనాలు నూతన వస్త్రాలు అందిస్తున్నామన్నారు కాశినాయన ఆశ్రమంలో భోజనం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి బుధవారం అన్న వితరణకు దాతల సహకరించాలని శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన అన్న వితరణ సేవాశ్రమము కమిటీ వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్, బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు మొదటి స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు విశ్రాంత లెక్చరర్ వీరారెడ్డి విశ్రాంత సూపర్డెంట్ కాశిరెడ్డి విశ్రాంత జిల్లా సర్వేయర్ మల్లారెడ్డి కాశినాయన ప్రియ శిష్యులు చిన్న సుబ్బారావు నాయన నర్సమ్మ టీ కొట్టు నారాయణమ్మ చిల్లర కొట్టు లక్ష్మీదేవమ్మ వేమన తపోవనం వ్యవస్థాపకులు హనుమంత రెడ్డి విశ్రాంత ఆర్మీ లింగారెడ్డి కాశి నాయన భక్తులు పాల్గొన్నారు

# స్మార్ట్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి

**- : దుర్గం గ్రామంలో స్మార్ట్ కార్డులను పంపిణీ చేసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ**





**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 17 :** అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గంలోని నార్పల మండలం దుర్గం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ కార్డు పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొని, ఇంటి ఇంటి వద్దకు వెళ్లి లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను స్వయంగా అందజేశారు. స్మార్ట్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ సూచించారు. అలాగే గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించిన ఎంపీ చెరువును సందర్శించి నీటిని నింపించే విషయమై ఇరిగేషన్ అధికారులకు తెలియజేద్దామని, గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కొత్తగా ఒక ఆర్ఓ ప్లాంట్ వేయించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా దుర్గం గ్రామంలో కొత్తగా నిర్మాణం జరుగుతున్న శ్రీ అహోబిలం లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంను ఎంపీ సందర్శించారు. చారిటీ బోర్డు సభ్యుల అభ్యర్థన మేరకు దేవాలయ నిర్మాణానికి గ్రామ ప్రజలు మరియు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గ్రామంలోని పలు సమస్యలను ఎంపీకి వివరించి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ఆలంవెంకట నరసానాయుడు, ఐటీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే శివానంద, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల్లో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలి

**- బ్రహ్మోత్సవాల్లో భద్రతపై టీటీడీ విజిలెన్స్, పోలీసుల సమన్వయ సమావేశం**





**అంకుశం న్యూస్ తిరుమల సెప్టెంబర్ 17:** సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2వ తేది వరకు నిర్వహించనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల నేపథ్యంలో టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణ ఆధ్వర్యంలో టీటీడీ విజిలెన్స్, జిల్లా పోలీసు, టీటీడీ అధికారులతో తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో బుధవారం సాయంత్రం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భక్తుల భద్రత, రవాణా, పార్కింగ్, క్రౌడ్ మేనేజ్మెంట్, శ్రీవారి వాహన సేవలలో వినియోగించే వివిధ వాహనాల పటిష్టత, అనుమానస్పద వ్యక్తులపై నిఘా వంటి అంశాలపై చర్చించారు.

**సమావేశంలోని ముఖ్యాంశాలు:**

ట్రాఫిక్ అంతరాయం లేకుండా తిరుమల మరియు తిరుపతిలలో పార్కింగ్ లు ఏర్పాటు- ఘాట్ రోడ్డులో వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు. ఎలక్ట్రికల్ కటౌట్లు, ఎల్ఈడీ స్క్రీన్ల పటిష్టత తనిఖీ. బ్రహ్మోత్సవాల్లో నిర్వహించే వాహన సేవలకు వినియోగించే వాహనాల స్థిరత్వం మరియు దృఢత్వం పరిశీలన. బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమలకు విచ్చేసే కార్మికులు, ఆర్టీసీ డ్రైవర్ల గుర్తింపు తనిఖీ. అధిక రద్దీ నేపథ్యంలో ముందస్తుగా అదనపు వాహనాల పార్కింగ్ ఏర్పాటు పై ప్రణాళిక టీటీడీ నిఘా, జిల్లా పోలీసు, టిటిడి అధికారుల సమన్వయంతో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు

ఈ సమావేశంలో టీటీడీ సిఈ సత్య నారాయణ, తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, టీటీడీ విభాగాధిపతులు, జిల్లా పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీతోనే సమాజంలో కుటుంబానికి ప్రత్యేక గుర్తింపు

**-ఐసీడీఎస్ పీడీ నాగమణి**



**రాప్తాడు, అంకుశం న్యూస్ సెప్టెంబర్ 17:** స్త్రీతోనే సమాజంలో కుటుంబానికి ప్రత్యేక గుర్తింపు దక్కుతుందని ఐసీడీఎస్ పీడీ నాగమణి అన్నారు. రాప్తాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్యవంతమైన స్త్రీ శక్తివంతమైన కుటుంబము" అనే కార్యక్రమాన్ని వైద్యాధికారులు డాక్టర్ శివకృష్ణ, డాక్టర్ శ్రావణి ఆధ్వర్యంలో నిర్వహించారు. పీడీ మాట్లాడుతూ స్త్రీల ఆరోగ్యం, శ్రేయస్సు ఒక బలమైన, శక్తివంతమైన కుటుంబానికి పునాది అన్నారు. కుటుంబము, సమాజంలోని స్త్రీలు, యువతులు, పిల్లల కోసము క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు, స్క్రీనింగ్లు ,సరియైన పోషకాహారం తీసుకుననేలా ప్రోత్సహించాలన్నారు. సమతుల్య ఆహారము, టీకాలు, మానసిక శుభ్రత, శారీరక దారుఢ్యం వంటి ఆరోగ్యకరమైన ఆధారాలను రోజు వారి జీవితంలో అలవాట్లను అలవర్చుకోవాలన్నారు. ప్రతి స్త్రీ ఆరోగ్యంగా, ధైర్యంగా, శక్తివంతంగా, ఉండే సమాజాన్ని నిర్మించడానికి కట్టుబడి ఉంటుందన్నారు. వీటి ద్వారా మన దేశ భవిష్యత్ ప్రకాశవంతంగా, ఆరోగ్యవంతంగా విరాజిల్లుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 100 మందికి మహిళలకు స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. పాల్గొనినారు. కార్యక్రమంలో ఏఓ భానురేఖ, మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శీనా, సర్పంచ్ సాకే తిరుపాలు, స్టేట్ అబ్జర్వర్, జోనల్ మలేరియా అధికారి శ్రీనివాసులు, కన్సల్టెంట్ డాక్టర్ హేమంత్, నోడల్ అధికారి సుమన గోపీచంద్, జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ విష్ణు, సీడీపీఓ ఉమాశంకరమ్మ , ఎంఈఓ కుళ్లాయప్ప, సీహెచ్ఓ శివ ప్రసాద్, సూపర్వైజర్ లు నరసింహ, అరుణ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు నాగరత్న, హేమలత, ల్యాబ్ టెక్నిషియన్ శ్రీధర్ బాబు, ఫార్మసీ ఆఫీసర్ మూర్తి, ఏఎన్ఎంలు, ఎంఎల్.హెచ్పీలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోయకొండ గంగమ్మ అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆకుపాటి



**కనిగిరి సెప్టెంబర్ 17 అంకుశం న్యూస్ :** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ టిడిపి నాయకులు, పామూరు ప్రాదేశిక రెండవ ఎంపీటీసీ సభ్యులు,ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ బుధవారం చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ బోయకొండ గంగమ్మ తల్లి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు ఆకుపాటి వెంకటేష్ ను వేద మంత్రాలతో ఘనంగా ఆశీర్వదించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆకు పార్టీ మాట్లాడుతూ గంగమ్మ తల్లి దర్శనంతో సకల సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తులకు అపారమైన నమ్మకం అని తెలిపారు.

## స్వస్థ్ నారీ.. స శక్త్ పరివార్ అభియాన్ పోస్టర్లను విడుదల చేసిన ఎమ్మెల్యే అమిలినేని



**అంకుశం న్యూస్ కళ్యాణ్ దుర్గం సెప్టెంబర్ 17:** అనంతపురం జిల్లాకళ్యాణదుర్గం పట్టణం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు స్వగృహంలో నేడు పలు శాఖల అధికారుతో సమీక్షా సమావేశం నిర్వహించారు.. అనంతరం వైద్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబలుగా తీర్చిదిద్దడం కోసం స్వస్థ్ నారీ..స శక్త్ పరివార్ అభియాన్ అనే శిభిరాలను నేటి నుంచి అక్టోబర్ 2వరకు నిర్వహిస్తున్నారు అందుకు సంబందించిన పోస్టర్లను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు విడుదల చేశారు..అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిన్నారుల్లో పోషణ పెంచేందుకు మాసోత్సవాలను నిర్వహిస్తున్నామని వాటికి సంబందించిన పోస్టర్లను ఎమ్మెల్యే సురేంద్రబాబు విడుదల చేశారు..

## అనంతలోస్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ

**- టిడిపి వాల్మీకి సాధికార సమితి రాష్ట్ర నాయకుడు మణిరవి**



**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 17:** అనంతపురం నగరంలో స్మార్ట్ రేషన్ కార్డులను తెలుగుదేశం నాయకులు పంపిణీ చేశారుఅనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ గారి ఆదేశాల మేరకు 41, 42 డివిజన్ లో ముఖ్యమంత్రి వర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబునాయుడు గారు కూటమి ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన QR కోడ్ సాంకేతికత కలిగిన స్మార్ట్ రేషన్ కార్డులను తెలుగుదేశం పార్టీ వాల్మీకి బోయ సాధికార సమితి రాష్ట్ర డైరెక్టర్ మణిరవి వాల్మీకి, తెలుగుదేశం పార్టీ నాయకులు,60, 61వ సచివాలయ సిబ్బందితో కలిసి పార్టీలకి అతీతంగా ప్రతి ఇంటికి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టోర్ డీలర్ల సంఘం నగర ప్రధాన కార్యదర్శి రాము, ఉపాధ్యక్షులు దలవాయి వెంకటేష్, 41 వ డివిజన్ టిడిపి అధ్యక్షులు కుమార్, 42వ డివిజన్ టిడిపి అధ్యక్షులు సంగా పవన్, భార్గవ్, వెంకట్రాముడు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్ర ప్రతిష్ట



**అంకుశం న్యూస్ తిరుపతి సెప్టెంబర్ 17:** అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో పవిత్రోత్సవాలలో భాగంగా బుధవారం శాస్త్రోక్తంగా పవిత్ర ప్రతిష్టను నిర్వహించారు. ఉదయం యాగశాలలో అకల్మష ప్రాయశ్చిత్తం, పంచగవ్య ప్రాసన చేపట్టారు. అనంతరం యాగశాలలో వైదిక కార్యక్రమాల అనంతరం స్నపన తిరుమంజనం చేపట్టారు. సాయంత్రం శ్రీవారిని తిరుచ్చి పైకి వేంచేపు చేసి సమర్పణ చేపట్టారు. అనంతరం తిరువీధి ఉత్సవం నిర్వహించారు. రాత్రి యాగశాలలో పలు వైదిక కార్యక్రమాల అనంతరం పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. 18వ తేదీ గురువారం స్వామి వారికి పవిత్ర సమర్పణ చేపడుతారు. సాయంత్రం తిరువీధి ఉత్సవం చేపడుతారు. అనంతరం యాగశాలలో వైదిక కార్యక్రమాలు జరుగనున్నాయి. 19వ తేదీ గురువారం ఉదయం ఏకాంతంగా శ్రీవారికి, శ్రీ పద్మావతీ అమ్మవారికి, శ్రీ ఆండాళ్ అమ్మవారికి అభిషేకం చేస్తారు. అనంతరం యాగశాలలో వైదిక కార్యక్రమాల తర్వాత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం శ్రీవారి తిరువీధి ఉత్సవం, రాత్రికి పలు వైదిక కార్యక్రమాల అనంతరం పూర్ణాహుతి, కుంభబింబం వేంచేపు, కళవాహన విశేష నివేదన, అర్చక బహుమానంతో పవిత్రోత్సవాలు ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, సూపరింటెండెంట్ లు, ఆలయ ఇన్స్పెక్టర్లు , అర్చకుల, భక్తులు పాల్గొన్నారు.

# కులవృత్తి గొప్పతనాన్ని, వైభవాన్ని పెంపొందించడమే విశ్వకర్మ జయంతి ఉద్దేశ్యం..!

## – విశ్వకర్మ జయంతి వేడుకలో జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్


**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, సెప్టెంబర్ 17 :** కులవృత్తి గొప్పదనాన్ని, వైభవాన్ని, ప్రభావాన్ని, జీవనాధారాన్ని పెంపొందించడమే.. సాంకేతికతను మూలపురుషుడు శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి ప్రధాన ఉద్దేశ్యం అని.. జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో.. జిల్లా బీసీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధ్యక్షతన శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ.. ప్రపంచ తొలి వాస్తు శిల్పి, సృష్టికర్తగా.. ప్రవచనకారులు దేవశిల్పి విశ్వకర్మను ప్రస్తావించడం.. సామంజసమైనదన్నారు. పురాణ సాహిత్యంలో దేవతల శిల్పాచార్యుడు అష్టవసువులలోని ప్రభాసుడు. యోగశిద్ధి దంపతుల కుమారుడైన విశ్వకర్మ.. స్వర్గ, నరక, వైకుంఠ, అమరావతి, ద్వారక, లంకా పట్టణం వంటి నగరాలను దేవతలకు వజ్రాయుధము వంటి ఆయుధాలను నిర్మించినట్లు ప్రస్తావించడం జరిగిందన్నారు.



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు.. ప్రపంచపు తొలి వాస్తుశిల్పిగా, సృష్టి కర్తగా పేరు గాంచిన విశ్వకర్మ భగవానుని జన్మదినాన్ని ప్రతి ఏడాది సెప్టెంబర్ 17న "విశ్వకర్మ జయంతి" గా జరుపుకోవడం జరుగుతోందన్నారు. విశ్వకర్మ పూజ రోజు హిందువులలో గొప్ప మతపరమైన ప్రాముఖ్యతను కలిగి ఉందన్నారు. భగవంతుడు శివుని త్రిశూలం, ఇంద్రుని వజ్రాయుధం మరియు విష్ణువు యొక్క సుదర్శన చక్రంతో సహా దేవతలకు అనేక అద్భుతమైన ఆయుధాలకు సృష్టికర్త అని అనేక గ్రంధాల్లో విశ్వకర్మ ప్రాశస్త్యాన్ని ప్రస్తావించడం జరిగిందన్నారు. విశ్వబ్రాహ్మణ అని కూడా పిలువబడే విశ్వకర్మ సంఘం భారతదేశంలోని ఒక గొప్ప సామాజిక సమూహంగా.. అందులో ఉప సమూహాలైన – కమ్మరి, వడ్రంగి, కాంస్య కమ్మరులు, శిల్పులు మరియు స్వర్ణకారులు మొదలైన కులవృత్తుల వారందరినీ విశ్వకర్మ వారసులుగా ప్రస్తావిస్తూ.. వారి కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేసే క్రమంలోకేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ యోజన పథకం ద్వారా.. లక్ష రూపాయల రుణాన్ని అందించడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ.. సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ముందుగా శ్రీ వీరాట్ విశ్వకర్మ చిత్రపటానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అతిధులతో కలిసి.. పూలమాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి ఎస్ డి సి రామసుబ్బయ్య బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజేంద్ర కుమార్ రెడ్డి జిఎండిఏసి నాగరాజు డి ఎస్ డి ఓ ఉదయభాస్కర్ మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ నెల దర్శన కోటా విడుదల వివరాలు

**అంకుశం న్యూస్ తిరుమల సెప్టెంబర్ 17:** డిసెంబర్ నెలకు సంబంధించి టీటీడీ విడుదల చేయు వివిధ దర్శనాల, గదుల కోటా వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన డిసెంబర్ నెల కోటాను సెప్టెంబర్ 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం సెప్టెంబర్ 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. అంగ ప్రదక్షిణ టోకెన్లను కూడా ఈ నెల నుండి ఆన్ లైన్ లో ఎలక్ట్రానిక్ డిప్ ద్వారా జారీ చేయనున్నారు. ఈ టికెట్లు పొందిన వారు సెప్టెంబర్ 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టికెట్లు మంజూరవుతాయి.



**22న ఆర్జిత సేవా టికెట్ల విడుదల**

కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను సెప్టెంబర్ 22న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్ లైన్ లో విడుదల చేయనుంది.

**22న వర్చువల్ సేవల కోటా విడుదల**

వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను సెప్టెంబర్ 22న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

**శ్రీవాణి దర్శన కోటా**

డిసెంబర్ నెలకు సంబంధించిన శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను 23న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నారు.

వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా..వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను సెప్టెంబర్ 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల

ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను సెప్టెంబర్ 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. తిరుమల, తిరుపతిలలో గదుల కోటా విడుదల..... తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను సెప్టెంబర్ 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. https://ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది.

# మహిళల ఆరోగ్య రక్షణే దేశ బలానికి పునాది





## – క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు తప్పనిసరిగా చేయించుకోవాలి – హరీష్ బాబు పిలుపు.

**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 17 :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల ప్రకారం, ధర్మవరం రూరల్ మండలంలోని నిమ్మలకుంట గ్రామ పిహెచ్‌సి లో "స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి 75వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు అనేక అభియాన్లు జరుగుతున్నాయని తెలిపారు. వాటిలో భాగంగానే మహిళల ఆరోగ్యంపై దృష్టి సారిస్తూ స్వస్థ నారీ – సశక్త్ పరివార్ అభియాన్ ను మధ్యప్రదేశ్ లో ప్రారంభించారని పేర్కొన్నారు.

భారతీయ సంస్కృతిలో స్త్రీమూర్తికి ఉన్న గౌరవం ప్రపంచంలో మరెక్కడా లేదని, మహిళల ఆరోగ్యం కాపాడటంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. అధిక రక్తపోటు, మధుమేహం, కేన్సర్ వంటి వ్యాధులను నిరోధించాలంటే క్రమం తప్పకుండా స్క్రీనింగ్ టెస్టులు చేయించుకోవాలని, ఏ వ్యాధినైనా భయపడకుండా తొలిదశలో గుర్తిస్తేనే సమర్థవంతంగా చికిత్స చేయగలమని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ లా నాయకత్వంలో మహిళలకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినప్పటికీ, మహిళలు ఇంకా ముందుకు రావడంలో వెనుకంజ వేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి ఎవరు కూడా భయపడకుండా స్క్రీనింగ్ టెస్టులు చేయించుకోవాలని మహిళలకు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. అలాగే బయట ఆహార పదార్థాల వలన అనేక రకాల రోగాలు వస్తున్నందున, మన పాత సాంప్రదాయ ఆహార అలవాట్లను పాటించడం ద్వారా అనారోగ్యాన్ని దూరం పెట్టవచ్చని హరీష్ బాబు సూచించారు. తరువాత దర్శినమల గ్రామ పిహెచ్‌సి లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి సందేశాన్ని వర్చువల్ ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది, రూరల్ అధ్యక్షులు చంద్ర, నిమ్మలకుంట శ్రీనివాసులు, శినా, హరి యదవ్, పోతుకుంట రాజు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ సంస్కరణలతో ప్రజల చేతుల్లో డబ్బు పెరుగనుంది

దేశవ్యాప్తంగా మొత్తం 140 కోట్ల మందికి వర్తించే జీఎస్టీపై పెద్ద నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు ఈ నెల 22 నుంచి అమల్లోకి వస్తాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం సిటీలోగల మధురవాడలో జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన సమావేశంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడారు. అనేక రంగాల్లో ఇప్పటికే జీఎస్టీ ప్రయోజనాలు చేకూరాయని, పన్ను శ్లాబ్‌లను నాలుగు నుంచి రెండుకు తగ్గించామని చెప్పారు. 12 శాతం పన్ను పరిధిలో ఉండే వస్తువుల్లో దాదాపు 99 శాతం వస్తువులను 5 శాతం పన్ను శ్లాబ్ పరిధిలోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా 28 శాతం పన్ను శ్లాబ్‌లో ఉండే సిమెంట్ సహా 90 శాతం వస్తువులను 18 శాతం పన్ను శ్లాబ్ పరిధిలోకి తెచ్చినట్లు చెప్పారు. 2017కు ముందు మొత్తం 17 రకాల పన్నులు ఉండేవని, వాటిపై 8 సెస్సులు కూడా ఉండేవని ఆర్థిక మంత్రి గుర్తుచేశారు. ఉదాహరణకు 2017కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేదని, అన్నింటినీ కలిపి దేశవ్యాప్తంగా ఒకే పన్ను, నాలుగు శ్లాబ్‌ల రూపంలో జీఎస్టీని తీసుకొచ్చామని మంత్రి చెప్పారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ద్వారా రూ. 7.19 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని, 2024-25 ఆర్థిక సంవత్సరంలో అది రూ. 22.08 లక్షల కోట్లకు చేరిందని అన్నారు.




ప్రజలపై భారం తగ్గించేందుకే జీఎస్టీ తీసుకొచ్చామని తెలిపారు. పాలు, పెరుగు సహా పలు నిత్యావసరాలను 5 శాతం పన్ను శ్లాబ్ నుంచి సున్నా శాతానికి తీసుకొచ్చామని చెప్పారు. మధ్యతరగతికి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నామన్నారు. కారు, ఫ్రిజ్, ఏసీని 28 శాతం నుంచి 18 శాతానికి తీసుకొచ్చామని చెప్పారు. ఆత్మనిర్భర్ భారత్‌కు జీఎస్టీ నూతన సంస్కరణలు పెద్ద ఊతమని పేర్కొన్నారు. మహిళల ఆరోగ్యం కోసం శానిటరీ న్యాప్‌కిన్స్‌పై పన్నును సున్నా చేశామని చెప్పారు. యూపీఏ హయాంలో 30 శాతం పన్ను పరిధిలో ఉన్న వస్తువులను ఇప్పుడు 5 శాతానికి తెచ్చామని తెలిపారు. సరళతరమైన పన్ను విధానాన్ని తీసుకురాలేని వాళ్లు ఇప్పుడు విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

# ప్రతి శాఖ అభివృద్ధి పథంలో నడవాలంటే అధికారులు సమర్ధవంతంగా పనిచేయాలి..

## – కళ్యాణదుర్గం శాసనసభ్యులు ఆమిలినేని సురేంద్రబాబు

**అంకుశం న్యూస్ కళ్యాణ్ దుర్గం సెప్టెంబర్ 17:** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఉన్న అన్ని శాఖల అధికారులు ఆయా శాఖల నుంచి అభివృద్ధికి అవసరమైన నివేదికలు సిద్ధం చేసుకుని మనకు ఏమి అవసరం, నిధులు ఎక్కడ నుంచి తీసుకురావాలి, మనకు, మన ప్రాంతానికి అవసరమైన నిధుల కోసం సంబంధిత మంత్రులతో మాట్లాడి తీసుకువచ్చేందుకు వీలుంటుందని అధికారులకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తెలిపారు.. మన నియోజకవర్గంలో వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందాల్సిన రాయితీలు, వ్యవసాయ పరికరాలు అందించేందుకు, విద్యుత్ శాఖ ద్వారా ట్రాన్స్ఫార్మర్స్, విద్యుత్ కనెక్షన్లు, ఆరోగ్య శాఖ ద్వారా ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించడం కోసం అవసరమైన భవనాలు, మందులు ఇతరత్ర తెచ్చుకోవడం కోసం సంబంధిత మంత్రులతో మాట్లాడి ఏర్పాటు చేస్తామని అన్నారు..

# స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమం ప్రారంభం



**అంకుశం న్యూస్అనంతపురం, సెప్టెంబర్ 17 :** ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల ఆరోగ్యం కోసం సంయుక్తంగా నిర్వహిస్తున్న "స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమం ప్రారంభోత్సవం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సమావేశ భవనంలో జరగగా, ముఖ్య అతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా.ఈబి.దేవి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.విజయశ్రీ, సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్ డా.సుబ్రహ్మణ్యం, జిల్లా ఆసుపత్రుల నిర్వహణ అధికారి డా.డేవిడ్ సెల్వంరాజు, సర్వజన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నరసింహులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్ర, మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా స్త్రీ ఆరోగ్యంగా ఉండాలని, అప్పుడే కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని, స్త్రీ సమాజంలో ఒక తల్లిగా, చెల్లిగా, కూతురిగా ఎంతో ముఖ్య భూమిక పోషిస్తూ ఉంటారని, అందుకే ఆమె ఆరోగ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి మహిళని ఆరోగ్య పరంగా వైద్య పరీక్షలు చేయాలని, వాటి ఆధారంగా ఏరకమైన వ్యాధులు ఏ ప్రాంతం లో ఎక్కవగా ఉన్నాయో, ఏ వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారో తెలుసుకొని వాటి ఆధారంగా వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

– ఈ సందర్భంగా ఆరోగ్య అవగాహన కోసం ఏర్పాటు చేసిన హెల్త్ ఎగ్జిబిషన్ ను ఎంపీ మరియు అధికారులు సందర్శించి సంతృప్తిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ నోడల్ అధికారి డా.శ్రీనివాసులు, డా.హేమంత్, ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ అధికారి మల్లికార్జున, డా.యుగంధర్, డా.అనుపమ, డా.విష్ణుమూర్తి, డా.శ్రీనివాసరెడ్డి, డా.గంగాధర్ రెడ్డి, డా.సుమన, డెమో త్యాగరాజు, నాగరాజు, గంగాధర్, ఆసుపత్రి ఆర్ఎంఓ డా.రామకృష్ణ, డిప్యూటీ ఆర్ఎంఓ డా.హేమలత తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరులో రోడ్డు ప్రమాదం.. ఏడుగురి మృతి

## – దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు

**(అంకుశం ప్రతినిధి, నెల్లూరు/అమరావతి, సెప్టెంబర్ 17) :** నెల్లూరు జిల్లా సంగం మండలం పెరమన వద్ద బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారు. ఆస్పత్రిలో బంధువులను పరామర్శించేందుకు గుర్రాలమడుగు సంగం నుంచి ఆత్మకూరు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. టిప్పర్%-%కారు ఢీకొన్న ఘటనలో నెల్లూరు నగరం, ఇందుకూరుపేటకు చెందిన తాళ్లూరు శ్రీనివాసులు, తాళ్లూరి రాధా, శేషం శేరమ్మ, శేషం బాలవెంగయ్య, తెల్లగుండ్ల శ్రీనివాసులు, తెల్లగుండ్ల లక్ష్మీ, కత్తి బ్రహ్మయ్య అక్కడికక్కడే మృతి చెందారు. ఘటన పట్ల సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సీఎం ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రమాదంపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని సీఎం అన్నారు.

# విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని ఎదగాలి

## – ఏపీ రెసిడెన్షియల్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్





**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, సెప్టెంబర్ 17:** ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని తల్లిదండ్రులు, గురువులు గర్వపడేలా ఎదగాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ విద్యార్థులకు ఉద్బోధించారు. బుధవారం చిలమత్తూరు మండలం టేకులోడు గ్రామంలోని మహాత్మా జ్యోతిబాపూలే ఏపీ రెసిడెన్షియల్ కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో తరగతి గదులను, త్రాగునీటి సౌకర్యం, స్నానపు గదులు, మరుగుదొడ్లను, వంటశాలను, వండిన ఆహార పదార్థాలను, విద్యార్థుల భోజనపు గదిని, పాఠశాల ఆవరణము మరియు మైదానాలను కలియతిరిగి పాఠశాలలో గల సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని విద్యా బోధనపై విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యాబోధన, ఇతర సౌకర్యాలు బాగానే ఉన్నట్లు విద్యార్థులు కలెక్టరుకు తెలిపారు. కళాశాలలో ఏయే తరగతులు ఉన్నాయి, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతమంది ఉన్నారని ప్రిన్సిపల్ ను ప్రశ్నించగా... సదరు పాఠశాలలో ఐదు నుంచి ఇంటర్మీడియట్ ద్వితీయ శ్రేణి వరకు ఉందని, 1100 మంది విద్యార్థులు ఉన్నారని, దాదాపు 35 మంది ఉపాధ్యాయులు ఉన్నట్లు ప్రిన్సిపల్ వివరించారు. సదరు కళాశాల స్వచ్ఛ ఆంధ్రకు నామినేట్ చేయబడిందని... పారిశుద్ధ్యాన్ని పక్కాగా అమలు పరచాలని... కళాశాల తరగతి గదులు, ఆవరణ, వంట గదులు, బాత్రూములు, టాయిలెట్లు, కళాశాల పరిసరాలన్నింటిలో మరింత మెరుగైన పారిశుద్ధ్యాన్ని అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శోభారాణి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.